A1TV NEWS

APTEL 2023/16425

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక

సంచిక :01   సంపుటి : 134   బుధవారం డిసెంబర్ 06- 2023   పేజీలు 4.   వేల :4 /

### జగన్ సర్కార్‌కు చిక్కుముడిలా మారిన..

# రాజధాని మార్పు..!

ఆంధ్ర ప్రగతి అమరావతి డిసెంబర్ 05:

ఏపీలో మిస్టరీగా మారిన అంశం ఏదైనా ఉందా ఆంటే అది రాజధాని అంశమే. ప్రభుత్వాలు మారుతున్న రాజధాని ఏదనే దానిపై మాత్రం ఇంకా ఎలాంటి క్లారిటీ రావడంలేదు.ప్రస్తుతం అమరావతి రాజధానిగా ఉన్నప్పటికి ఏపీ ప్రభుత్వం అమరావతిని రాజధానిగా అంగీకరించడం లేదు. ప్రభుత్వం ఏర్పడిన మొదట్లో మూడు రాజధానుల ఏర్పాటుకు శ్రీకారం చుట్టిన జగన్ సర్కార్ కు హైకోర్టు బ్రేకులు వేసింది. అప్పటి నుంచి రాజధాని అంశం జగన్ సర్కార్ కు వీడని చిక్కుముడిలా మారింది. అటు మూడు రాజధానుల అమలు జరగక ఇటు అమరావతి ని రాజధానిగా ఒప్పుకోక అలాగే మధ్యలో ఈ అంశాన్ని నెట్టుకొస్తోంది జగన్ సర్కార్.

అయితే కోర్టులో మూడు రాజధానుల అంశం పెండింగ్ లో ఉన్న కారణంగా డెసిషన్ ఛేంజ్ చేసుకొని విశాఖ ను రాజధానిగా ప్రకటించేందుకు వైఎస్ జగన్ సిద్దమయ్యారు. డిసెంబర్ నుంచి విశాఖ కేంద్రంగా పరిపాలన జరుగుతుందని ఆల్రెడీ ప్రకటించారు కూడా. దీంతో డిసెంబర్ లో రాజధాని మార్పు ఖాయమనుకునే సందర్భంలో.. తాజాగా ఏపీ రాజధాని విషయంలో కేంద్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరు వైఎస్ జగన్ ను మళ్ళీ కన్ఫ్యూజన్ లోకి నెట్టేశాయి.

దేశంలో 28 రాష్ట్రాలకు సంబంధించిన రాజధానుల జాబితా ను విడుదల చేసిన కేంద్రం అందులో ఏపీ రాజధాని గా అమరావతిని ప్రకటించింది. పార్లమెంట్ సాక్షిగా అమరావతికి రాజధానిగా స్థానం కల్పించడంతో జగన్ సర్కార్ మళ్ళీ ఆలోచనలో పడే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. కాగా మొదటి నుంచి కేంద్రప్రభుత్వం ఏపీ రాజధానిగా అమరావతినే ప్రస్తావిస్తోంది. అమరావతి రాజధానికే తాము అనుకూలమని, ఇప్పటికే బిజెపి పెద్దలు కూడా చాలా సార్లు చెప్పుకొచ్చారు. మొత్తానికి డిసెంబర్ లో అమరావతి నుంచి విశాఖకు రాజధాని మార్పు జరుగుతున్న వేళ



అనూహ్యంగా కేంద్రం అమరావతినే రాజధానిగా ప్రస్తావించడంతో రాజధాని మార్పుపై జగన్ వెనకడుగు వేస్తారా ? లేదా విశాఖకే షిఫ్ట్ అవుతారా అనేది చూడాలి.

### ఆపద కాలం...ఆపన్న హస్తం

# అందించండి.

### -టీడీపీ శ్రేణులకు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ పిలుపు.


ఆంధ్ర ప్రగతి అమరావతి డిసెంబర్ 05:



తుఫాన్ నష్టం అపారంగా ఉందని, ఆపద సమయంలో ప్రజలకి తెలుగుదేశం శ్రేణులు అండగా నిలవాలని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ పిలుపునిచ్చారు. మంగళవారం మీడియాకి ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. తుఫాన్ తీవ్రతపై వారం నుంచే కేంద్ర విపత్తు సంస్థలు హెచ్చరికలు జారీ చేసినా రాష్ట్ర ప్రభుత్వం కనీసం సమీక్షించకపోవడం దారుణం అన్నారు. తుఫాన్ పై అప్రమత్తం చేయడంలోనూ, సహాయకచర్యలు చేపట్టడంలోనూ ప్రభుత్వం విఫలం కావడంతో ప్రజలు తమ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బిక్కుబిక్కుమంటూ వరద ప్రాంతాల్లో గడుపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఏ విపత్తు వచ్చినా, టిడిపి అధికారంలో ఉన్నా, లేకున్నా మానవతాదృక్పథంలో సహాయం చేసే తెలుగుదేశం శ్రేణులు తుఫాన్ సహాయకచర్యలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఓ వైపు వర్షం-మరోవైపు తీవ్రమైన గాలులు ఉన్న నేపథ్యంలో అన్నిజాగ్రత్తలు తీసుకుని వరద బాధితులకు ఆహారం, ఇతరత్రా సాయం అందించాలని టిడిపి కేడర్‌కి సూచించారు.

# చంద్రబాబుకు భారీ ఊరట..

### సీఐడీ పీటీ వారెంట్లను తోసిపుచ్చిన ఏసీబీ కోర్టు



టీడీపీ అధినేత చంద్రబాబపై ఏపీ సీఐడీ దాఖలు చేసిన పీటీ వారెంట్లను విజయవాడలోని ఏసీబీ కోర్టు తోసిపుచ్చింది. చంద్రబాబు జైలులో ఉండగా ఇన్నర్ రింగ్ రోడ్డు, ఫైబర్ నెట్ కేసుల్లో విచారణ చేయాలని సీఐడీ పీటీ వారెంట్లు దాఖలు చేసింది. దీనిపై విచారణ చేపట్టిన ఏసీబీ కోర్టు.. చంద్రబాబు బెయిల్‌పై ఉన్నందున వారెంట్లు నిరర్థకమవుతాయంటూ వాటిని తోసిపుచ్చింది.చంద్రబాబుపై ఏపీ సీఐడీ వరుసగా కేసులు నమోదు చేసింది. స్కిల్ డెవలప్‌మెంట్, ఫైబర్ నెట్, అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు, ఇసుక, మద్యం అంశాల్లో కేసులు నమోదైన సంగతి తెలిసిందే. ఈ కేసులో సీఐడీ వరుసగా పీటీ వారెంట్లు దాఖలు చేసింది. అయితే ఈలోపు చంద్రబాబుకు బెయిల్ రావడంతో ఈ పీటీ వారెంట్లను తోసిపుచ్చింది

చంద్రబాబుకు ప్రస్తుతానికి స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో మాత్రమే బెయిల్ వచ్చింది. మిగిలిన ఫైబర్ నెట్, అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు, ఇసుక, మద్యం అంశాల్లో బెయిల్ రావాల్సి ఉంది. ఫైబర్ నెట్ కేసులో బెయిల్ పిటిషన్ సుప్రీం కోర్టులో విచారణ జరుగుతోంది.. అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు, మద్యం, ఇసుక కేసుల్లో బెయిల్ అంశం ఏపీ హైకోర్టులో విచారణ జరుగుతోంది.

మరోవైపు చంద్రబాబుకు బెయిల్ రావడంతో ఆయన మళ్లీ జిల్లాల పర్యటనలకు సిద్ధమవుతున్నారు. ముందుగా చంద్రబాబుఈనెల 7న ఢిల్లీకి వెళ్లనున్నారు. ఏపీలో ఓట్ల అక్రమాలపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయనున్నారు. ఈ నెల 10న కేంద్ర ఎన్నికల కమిషన్ చెందిన బృందం రాష్ట్రానికి రానుంది. రాష్ట్రానికి వచ్చే ముందే ఢిల్లీ వెళ్లి సీఈసీని కలవాలని చంద్రబాబు నిర్ణయించారు. ఈ మేరకు ఈనెల గురువారం ఢిల్లీకి చంద్రబాబు పయనం వెళ్లనున్నారు.


# గ్రామ సమస్యలపై ఫోకస్ పెట్టనున్న చంద్రబాబు..!

ఆంధ్ర ప్రగతి అమరావతి డిసెంబర్ 05:

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గ్రామ సమస్యలపై ఫోకస్ పెట్టారు. అందుకు తగిన కార్యాచరణను సిద్ధం చేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో విజయం సాధించి తెలుగుదేశం పార్టీకి మళ్లీ పూర్వ వైభవం తీసుకురావాలని కృత నిశ్చయంతో ఉన్నారు. మన గ్రామం, మన అభివృద్ధి, మన ఆత్మగౌరవం అనే నినాదాలతో పంచాయతీ రాజ్ సంస్థల ప్రతినిధులు నిర్వహించే సదస్సులకు హాజరు కానున్నారు. పంచాయతీరాజ్ చాంబర్, సర్పంచుల సంఘం కలిసి వీటిని నిర్వహించనున్నట్టు ఆ సంస్థల అధ్యక్షుడు యలమంచిలి రాజేంద్ర ప్రసాద్, లక్ష్మీ ముత్యాలరావు తెలిపారు.

రాష్ట్రాన్ని ఐదు జోన్లుగా విభజించి ఒకొక్క జోన్ లో ఒకొక్క చోట ఈ సదస్సు ఏర్పాటు చేస్తున్నారు. మొదటి దశలో నాలుగు జిల్లాల్లో చంద్రబాబు టూర్ షెడ్యూల్ ఖరారైంది. డిసెంబర్ 11న శ్రీకాకుళం, 12న కాకినాడ, 14న నర్సరావు పేట, 15న కడపలో జరగనున్న సదస్సుల్లో చంద్రబాబు పాల్గొననున్నారు. ఐదోది ఇంకా నిర్ణయించలేదు. పార్టీల రహితంగా వీటిని ఏర్పాటు చేస్తున్నామని, అందరూ రావచ్చునని చెబుతున్నారు. ఈ సదస్సులను ఆషామాషీగా చేయడం లేదని, కనీసం 10 వేల మందికి తక్కువ కాకుండా ఏర్పాట్లు చేస్తున్నామని అంటున్నారు. తుపాను ప్రభావం ఉంటే, అందుకు తగినట్టుగా వేదికను మార్చుతామని చెబుతున్నారు. అయితే తుపాను నేపథ్యంలో చంద్రబాబు శ్రీశైలం పర్యటన, లోకేష్ యువగళం పాదయాత్ర వాయిదా పడ్డాయి. మరోవైపు డిసెంబర్ 7న కేంద్ర ఎన్నికల కమిషనర్ ను కలిసేందుకు ఢిల్లీ వెళుతున్నారు. ఈనెల 10న ఎన్నికల కమిషన్ ఒకటి అమరావతి రానుంది. ముందుగానే వారి వద్దకు వెళ్లి సమస్యలు విన్నవించాలని చూస్తున్నారు.

చంద్రబాబు అధికారంలో ఉన్నా, లేకున్నా నిత్యం బిజీగానే ఉంటారనడానికి ఇదే నిదర్శనమని తెలుగుదేశం నాయకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఆయన అనునిత్యం ప్రజాక్షేమాన్ని కాంక్షిస్తూనే ఉంటారని చెబుతున్నారు. వచ్చే ఎన్నికల వరకు అటు లోకేష్, ఇటు చంద్రబాబు జనంలోనే ఉంటారని అంటున్నారు. రాజకీయ సమీకరణాలు మారుతున్నాయని అన్నీ తెలుగుదేశానికి అనుకూలంగా ఉన్నాయని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



### తెలంగాణ ముఖ్యమంత్రిగా

# రేవంత్ రెడ్డి..



కొత్త ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఎవరనేది మరికొన్ని గంటల్లో తేలిపోనున్నది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నివాసంలో రాహుల్‌గాంధీ, మాణిక్‌రావ్ థాక్రే, డీకే శివకుమార్ సుమారు అరగంట పాటు చర్చించి పేర్లను ఫైనల్ చేశారు. ఆ సమావేశంలో రేవంత్‌ను సీఎం చేయడంపై నిర్ణయం జరిగినట్లు సూచనప్రాయంగా తెలిసింది. అదే విషయాన్ని సీల్డ్ కవర్‌లో పెట్టి హైదరాబాద్‌కు పంపుతున్నారు. సీఎల్పీ సమావేశంలోనే లాంఛనంగా పేర్లను వెల్లడి చేసేలా ఏఐసీసీ ప్లాన్ చేసింది. ఆ సీల్డ్ కవర్‌తో పాటు కేసీ వేణుగోపాల్, డీకే, థాక్రే తదితరులు స్పెషల్ ఫ్లైట్‌లో ఢిల్లీ నుంచి బయలుదేరారు. మరికొద్దిసేపట్లో నగరానికి చేరుకోనున్నారు. సాయంత్రం అఫీషియల్‌గా పేర్లను ఆ సమావేశంలోనే వెల్లడించనున్నారు.సీఎం పోస్టు కోసం ప్రయత్నించినవారిని హైకమాండ్ బుజ్జగించింది. ఖర్గే, రాహుల్, కేసీ, థాక్రే సమావేశానికి ముందే ఉత్తమ్, భట్టితో డీకే శివకుమార్ భేటీ అయ్యారు. రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితులు, మెజారిటీ ఎమ్మెల్యేల అభిప్రాయాలను వారికి వివరించారు. సీఎల్పీ మీటింగ్‌లో సీఎం, డిప్యూటీ సీఎం అభ్యర్థులను లాంఛనంగా ప్రకటించిన తర్వాత ప్రభుత్వ ఏర్పాటుకు సంబంధించిన కసరత్తు ముమ్మరం కానున్నది. ఉత్తమ్, భట్టి ఢిల్లీలోనే ఉండిపోయినప్పటికీ రేవంత్ మాత్రం ఎమ్మెల్యేలతో కలిసి హైదరాబాద్‌లోని హోటల్‌లోనే ఉండిపోయారు. ప్రభుత్వ ఏర్పాటు తర్వాత చేపట్టాల్సిన యాక్టివిటీస్‌ను ప్రయారిటీ బేసిస్‌లో పరస్పరం చర్చించుకున్నారు.సీఎం, డిప్యూటీ సీఎం పోస్టుల విషయంలో ఉత్తమ్, భట్టి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్న ఏఐసీసీ అధ్యక్షుడు తగిన ప్రాధాన్యత ఇస్తామని, ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అనేక అవకాశాలు, ప్రయారిటీలు ఉంటాయని, వాటికి అనుగుణంగా సీనియర్ల సేవలను వినియోగించుకునే వీలు ఉంటుందని బుజ్జగించినట్లు తెలిసింది. అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్నా అభ్యంతరం లేదని స్వయంగా ఉత్తమ్ చెప్పడంతో పాటు కట్టుబడి ఉంటానని కూడా క్లారిటీ ఇచ్చారు. దీంతో సీఎం, డిప్యూటీ సీఎం విషయంలో పెద్ద వివాదం కొలిక్కి వచ్చినట్లయింది. ముఖ్యమంత్రిగా రేవంత్, డిప్యూటీ సీఎంగా భట్టి విక్రమార్క ప్రమాణ స్వీకారానికి అడ్డంకులు తొలగిపోయినట్లయింది.

# ఉపాధి, ఉద్యోగాలు కల్పనలో వైసీపీ ప్రభుత్వం విఫలం.




ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 05:

ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలపై శ్వేతపత్రం విడుదల చేయాలనిప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెనిన్ బాబు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత నాలుగు సంవత్సరాల నుండి రాష్ట్రంలో ఒక నూతన పరిశ్రమ కూడా రాలేదని ఉన్న పర్సనల్ అన్ని కూడా ఇతర రాష్ట్రాలకు తరలి వెళ్తున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించకపోకపోవడం వలన రాష్ట్రంలో యువతకు ఉపాధి ఉద్యోగాలు రాగా నిరుద్యోగ ఆంధ్ర ప్రదేశ్ గా మారిందని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లెనిన్ బాబు ఆరోపించారు. మంగళవారం నాడు స్వామి రెడ్డి భవన్ నందు విలేకరుల సమావేశంలో లెనిన్ బాబు మాట్లాడుతూ మేం అధికారులకు వచ్చిన వెంటనే ప్రభుత్వ శాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చిన వంటి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆచరణలో వైఫల్యం చెందిందని అన్నారు. 26 జిల్లాలో ఒక పరిశ్రమ కూడా ఏర్పాటు కాకపోవడం, ప్రభుత్వ శాఖల్లో లక్షలాది ఉద్యోగాలు ఖాళీగా ఉన్న భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ ఇవ్వకపోవడం రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఉపాధి ఉద్యోగాల కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళుతున్నారని తెలిపారు. ఉద్యోగాలు భర్తీ చేయకపోతే నిరుద్యోగులకు నెలకు పదివేల రూపాయలు నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న 25 వేల ఉపాధ్యాయ, ఎస్సై కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ ఇవ్వాలని కోరారు. దేశవ్యాప్తంగా నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేయాలని నేటి నిరుద్యోగ యువతకు ఉపాధి ఉద్యోగాలు కల్పించి దేశ అభ్యర్థుల భాగస్వామ్యం చేయాలని ఈనెల 23న ఢిల్లీ నగరంలో జాతీయ స్థాయి సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెంచలయ్య, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి జి నాగరాముడు ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ధనుంజయ, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి శివయ్య, జిల్లా ఉపాధ్యక్షులు విష్ణు తదితరులు పాల్గొన్నారు.



# నేడు చలో ఆర్జెడి కార్యాలయం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 05:

నంద్యాల “కుందూ” నది సాక్షిగా నలంద జూనియర్ కాలేజీలో జరిగిన సంఘటన సాక్ష్యాలను “నీటి”పాలు చేసిన ఆర్ఐఓ గురువయ్య శెట్టి.!బహుజన విద్యార్థులకు గుండు (ట్రిమ్మింగ్) కొట్టించి సమాజానికి తప్పుడు సంకేతాలిస్తున్న నలంద జూనియర్ కాలేజీ కరస్పాండెంట్ మహేశ్వర్ రెడ్డి.! బహుజన విద్యార్థులకు గుండు కొట్టించి ట్రిమ్మింగ్ అని , చెయ్యి విరగగొట్టి తలుపు తగిలిందనడం భాధాకరం.!డిసెంబర్ 5 మంగళవారం నాడు నంద్యాలలో కుందూ నదిలో జలదీక్ష చేసిన విద్యార్థి , యువజన , ప్రజా సంఘాల నేతలు.నంద్యాల నలంద ప్రైవేట్ జూనియర్ కాలేజీ అధినేత మహేశ్వర్ రెడ్డి ని తక్షణమే అరెస్టు చేసి , క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.!
6మంది బహుజన విద్యార్థులకు శిరోముండనంపై ప్రజా సంఘాలు స్పందించాలి.!
నలంద జూనియర్ కాలేజీ అధినేత మహేశ్వర్ రెడ్డిని కాపాడుతున్న విద్యాశాఖ అధికారులు.
డీ.ఎస్.వై.ఏ రాష్ట్ర అధ్యక్షులు షేక్ రియాజ్ , ఆలిండియా యూత్ లీగ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామినేని రాజునాయుడు , టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ముద్దం నాగనవీన్ జిల్లా అధ్యక్షుడు రఫీ , డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు శివ , ఏఐఎస్ఏ నంద్యాల జిల్లా అధ్యక్షుడు నాగార్జున , పిడిఎస్యు జిల్లా కార్యదర్శి రాంబాబు , అంబేద్కర్ విద్యార్థి యువజన సంఘం అధ్యక్షుడు పాలుట్ల రమణ

# కనుమరగవుతున్న మానవీయ విలువలను కాపాడుకుందాం.



## -ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య.

ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 5:

దేశంలో కనుమరుగవుతున్న మానవీయ విలువలు ను కాపాడుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య విజ్ఞప్తి చేశారు. మంగళ వారం నంద్యాల లో సీపీఐ కార్యాలయం స్వామిరెడ్డి హాల్ నందు ఇప్టా పాదయాత్ర ల కరపత్రాలను వారు విడుదల చేశారు . ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య మాట్లాడుతూ భారతదేశవ్యాప్తంగా శాంతి ప్రేమ కరుణా, దయా లేకుండా పోతున్నదని అందువల్లనే మనుషుల మధ్య దూరం పెరిగిపోయి మానవత్వం కనుమరుగై మనిషిని మనిషి నిర్ధాక్షణంగా హత్య చేసే సంఘటనలు సాధారణమై పోతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. ఇలాంటి ఘటనలు మనుషుల్ని కలవరపెట్టడం మానేస్తున్నాయని అందుకోసమే ఇప్టా జాతీయ స్థాయి నాయకత్వంలో ప్రేమ కరుణా దయ మంచితనం మానవత్వం సమానత్వం సమన్యాయం సౌభ్రాతృత్వం కాపాడడం కోసం ఇండియన్ పీపుల్స్ థియేటర్ అసోసియేషన్ (ఇప్టా) జాతీయస్థాయి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 28వ తారీఖున భగత్ సింగ్ జయంతి రోజున పాదయాత్రలు ప్రారంభమైనాయని దేశ వ్యాప్త పాదయాత్రల ముగింపు జనవరి 30 గాంధి వర్ధంతి రోజున ఢిల్లీ లో బహిరంగ సభ తో ముగిస్తుందని ఆయన తెలిపారు. దేశంలో మతోన్మాదం , కులోన్మాధం పెచ్చరెల్లి పోతున్నదని అన్నారు. దేశ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకొనుటకు ప్రజల్ని సజీవంగా చైతన్యవంతంగా ఉంచడం కళ ల ద్వారానే సాధ్యమవుతుందని ఆట పాట మాట వివిధ కళలతో ప్రజల్లో చైతన్యవంతం తీసుకురావడానికి ఈ పాదయాత్రలు దోహదపడతాయని ఈ పాదయాత్రలో మానవతా వాదులు, అభ్యుదయ కాముకులు , శాంతి కాముకులు వివిధ రంగాలకు చెందిన కళా సంస్థలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. రాష్ట్ర అధ్యక్షులు పి. చంద్ర నాయక్ మాట్లాడుతూ దేశంలో భిన్న సంస్కృతులు భిన్న జాతులు భిన్న సాంప్రదాయాలతో ప్రజలు జీవిస్తున్నారని కానీ నేడు మనవాదుల చేతిలో పడి దేశం అరాచకాలతో అల్లాడుతున్నదని మానవ సంబంధాలు మరుగున పడుతున్నాయని మంచితనం మానవత్వం లేని విధంగా పాలకులు సమాజాన్ని మార్చేస్తున్నారని మండి పడ్డారు. ఆ విలువలను కాపాడు కోవడానికి ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో డిసెంబర్ 18వ తేదీన గుంటూరులో పాదయాత్ర ప్రారంభమై 22వ తేదీన విజయవాడలో బహిరంగ సభ తో ముగిస్తుందని ఈ పాదయాత్రలకు యావన్మంది ప్రజానీకం పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి నంద్యాల జిల్లా కార్యదర్శి ఎ శివయ్య ఎ ఐ ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి ధనంజయులు, కళాకారులు ఎం. విజయ్ , విష్ణు , కరీం తదితరులు పాల్గొన్నారు.

# అడవి పందుల దాడిలో వరి పంట నష్టం.

## -కాపాడుకునేందుకు అన్నదాతల అగచాట్లు.



ఆంధ్ర ప్రగతి మహానంది డిసెంబర్ 05:

మహానంది మండలం మజరా గ్రామ పంచాయతీ గాజులపల్లె గ్రామ పరిధిలోని బసాపురం గ్రామానికి చెందిన రైతు సయ్యద్ హుస్సేన్సా తన అర్థ ఎకరా పొలంలో వేసుకున్న వరి పంటను సోమవారం రాత్రి అడవి పందులు దాడి చేయడంతో దెబ్బతిన్నాయని రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఆరుగాలం కష్టపడి సాగుచేసుకున్న వరి పంట చేతికందే సమయంలో అడవి పందులు దాడి చేసి నష్ట పరచడం తమకు తీరని నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. అడవి పందుల దాడి నుంచి తమ పంట పొలాలను కాపాడుకోవడానికి రైతులు రాత్రి సమయాల్లో కాపు కాస్తున్నారు. అయినప్పటికీ అడవిపందులు అర్థరాత్రి గుంపులు గుంపులుగా వచ్చి పంటను ధ్వంసం చేసి పోతున్నాయి.పందులను బెదరకొట్టేందుకు పంటల రక్షణకు రైతులు పాత చీరలను కడుతున్నారు. అయినా అడవి పందులు దాడి చేస్తుండడంతో రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.ఇప్పటికైనా అధికారులు స్పందించి అడవిపందుల బారి నుంచి పంటలను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వమే తమను ఆదుకోవాలని రైతు విజ్ఞప్తి చేస్తున్నారు.

# అంతర్జాతీయ నైపుణ్యా కేంద్రాల ఏర్పాటుపై మాగుంట ప్రశ్న

ఒంగోలు

దేశం మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏర్పాటయిన మరియు నిర్మాణంలోనున్న అంతర్జాతీయ నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు, వాటి ఆర్థిక, భౌతిక మరియు క్రియాత్మక పురోగతి గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు, మాగుంట శ్రీనివాసులురెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర నైపుణ్యాభివృద్ధి మరియు వ్యవస్థాపకత సహాయక మంత్రి, రాజీవ్ చంద్రశేఖర్ సమాదానమిస్తూ ఉద్యోగాలు పొందుటలో ప్రపంచ స్థాయి ప్రతిభ డిమాండును అనుసరించి విదేశాలలో ఉపాది అవకాశాల కోరె భారత విద్యార్థులు ప్రపంచ ప్రమాణాలు అందుకోనుటకు కేంద్ర నైపుణ్యాభివృద్ధి మరియు వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖ దేశంలో అంతర్జాతీయ నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను ప్రారంభించినదని మరియు వీటిలో వారికి అవసరమైన అన్ని వనరుల ఏర్పాటుతో శిక్షణ ఇవ్వడంతోపాటు సలహాలు, వీసా - పాస్ పోర్ట్ పొందేదానికి సహాయం అందించబడునని తెలిపారు.ఈ కేంద్రాల స్థాపన కొరకు నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పోరేషన్ వారు ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన %డ% ప్రవాసి కౌశల్ వికాస్ యోజన పథకాలను అమలుచేయుచున్నదని, 2023-24 ఆర్థిక సంవత్సరానికి దేశంలో 30 నైపుణ్యాభివృద్ధి కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదించడం జరిగిందని, వీటి ఎంపిక అనేది వలస నమూనాలు మరియు ప్రాంతాల అవసరాలను బట్టి ఉంటుందని, ప్రస్తుతానికి అన్ని ప్రయోగశాలలతో మరియు వసతులతో వారణాసిలో ఒకటి మరియు భువనేశ్వర్ లో ఒక కేంద్రం ఏర్పాటు చేయబడ్డాయని మరియు ప్రస్తుతం 4,230 మంది అభ్యర్దులు శిక్షణ పొందుచున్నారని, ఈ శిక్షణతో వారు ప్రపంచ స్థాయి ప్రతిభపొంది విదేశాలలో ఉపాది అవకాశాలను తప్పక పొందగలరని కేంద్ర మంత్రి తెలియజేశారు.

# శిరివెళ్లలో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభించిన ఇరిగేల రాంపుల్లారెడ్డి.

-ప్రజా సమస్యలను నేరుగా పార్టీ కార్యాలయం దృష్టికి తీసుకురండి.
-దుర్మార్గ పాలన సాగిస్తున్న వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడుదాం.
- స్థానిక నాయకులు చిల్లర రాజకీయాలు మానుకోవాలి.



ఆంధ్ర ప్రగతి శిరివెళ్ల, డిసెంబర్ 5:

శిరివెళ్ల పట్టణంలో సోమవారం జనసేన పార్టీ నూతన కార్యాలయాన్ని జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఇరిగెల రాంపుల్లారెడ్డి, ఇరిగెల బ్రదర్స్, మైలేరి మల్లయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, శిరివెళ్ల ప్రజలకు జనసేన పార్టీ కార్యాలయం అందుబాటులో ఉండాలన్న ఉద్దేశ్యంతో పార్టీ కార్యాలయాన్ని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీ ఎత్తున పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు.
ప్రజలకు ఎల్లప్పుడూ జనసైనికులు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికై పోరాడతారన్నారు. నేడు ఎక్కడ చూసినా దౌర్జన్యం, అవినీతి, దుర్మార్గమైన పాలన కనిపిస్తోందన్నారు. వైసీపీ అధికార పార్టీ ఉచితాల పేరుతో ప్రజలను నిలువునా మోసం చేస్తుందన్నారు. దానికితోడు స్థానిక ఆళ్లగడ్డ శాసనసభ్యులు ప్రజలను దోచుకునే స్థితిలో ఉండిపోయాడన్నారు. ఆయన ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. ప్రజలు కట్టబెట్టిన అధికారాన్ని అడ్డుపెట్టుకుని దోచుకో దాచుకో అనే విధంగా పాలకులు పరిపాలిస్తున్నారని ఎద్దేవా చేశారు. స్థానిక అధికార పార్టీ నాయకుల చిల్లర రాజకీయాలు చేస్తూ దోపిడీని ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారన్నారు.
జనసేన పార్టీ ప్రజలకు అండగా ఉంటుందని, దోపిడీకి గురిచేసే ప్రభుత్వంపై తిరుగుబాటుకు పూనుకుందామని పిలుపునిచ్చారు. దుర్మార్గమైన పాలన పోవాలంటే వచ్చే ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. జనసేన, తెలుగుదేశం పార్టీలను ఆదరించి అధికారంలోకి వచ్చేలా ప్రజలు మద్దతు తెలపాలని ప్రజలను ఆయన కోరారు. పవన్ కళ్యాణ్ పార్టీ అధికారంలోకి వస్తే బడుగు, బలహీనవర్గాల అభివృద్ధికి కృషి చేస్తారని, రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రజలకు సేవ చేసేందుకు తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నామన్నారు.
ప్రస్తుతం ముంచుకొస్తున్న మిచౌంగ్ తుఫాన్ కారణంగా పంటలను సాగుచేసిన రైతులను అప్రమత్తం చేయాలన్నారు. రైతుల ధాన్యం తడవకుండా, పాడవకుండా రైతులను అప్రమత్తం చేసి రైతుల పైరు దెబ్బతినకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. రైతుల సంక్షేమానికి కృషి చేయాలన్నారు. విజయమే లక్ష్యంగా జనసైనికులు గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో ఇరిగేల సూర్యనారాయణరెడ్డి, ఇరిగెల రామచంద్రారెడ్డి, ఇరిగెల విశ్వనాథరెడ్డి, ఇరిగెల ప్రతాపరెడ్డి, పసుల నరేంద్ర జనసేన పార్టీ సిరివెళ్ల మండల ఇంచార్జ్, జనసేన నేతలు, పెసరాయ్ చాంద్ భాష, ఆలమూరు గౌస్, పెసరాయ్ ఇబ్రహీం, కుద్దూస్, నాగరాజు శెట్టి,టి పెద్ద బాలయ్య,గుర్రప్ప,నరేంద్ర, జనసైనికులు ఇరిగెల అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తుఫాను నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల్లో పర్యటించిన తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు,

కందుకూరు పట్టణంలోని జనార్ధనకాలనీ, ఎస్టీ కాలనీ, ఏకలవ్యనగర్ ప్రాంతాలలో నీటమునిగిన ఇళ్లను నాగేశ్వరరావు, పార్టీ నాయకులు పరిశీలించారు. బాధితులతో మాట్లాడి ఇబ్బందులు తెలుసుకోవడంతో పాటు ధైర్యం చెప్పారు. వారందరికీ భోజన ఏర్పాట్లు చేశారు. ఈరోజు రేపు కూడా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని నాగేశ్వరరావు సూచించారు. తమ పార్టీ నాయకులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని, ఎలాంటి అవసరం వచ్చినా సంప్రదించాలని సూచించారు. అలాగే టి ఆర్ అర్ కాలేజీ, పాలిటెక్నిక్ కాలేజీ, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో ఏర్పాటుచేసిన శిబిరాలకు వెళ్లి, అక్కడ ఆశ్రయం పొందుతున్న వారితో నాగేశ్వరరావు మాట్లాడారు. భోజనం, మంచినీళ్లు, ఇతర సౌకర్యాల గురించి ఆరా తీశారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పలువురు నాయకులు నాగేశ్వరరావు వెంట ఉన్నారు.

# బడి ఈడు పిల్లలను పాఠశాలలకు పంపేందుకు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకోండి.

### -5-18 సంవత్సరాల పిల్లలందరూ ఖచ్చితంగా బడుల్లోనే ఉండాలి.
### -వాలంటీర్ల బృందాలు ఇంటింటికి వెళ్లి పిల్లలను గుర్తించండి.
### -జిల్లా అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, డిసెంబర్ 02:గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వేలో భాగంగా చిన్న చిన్న కారణాలవల్ల బడికి వెళ్ళని బడి ఈడు పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలలకు పంపేందుకు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ పిలుపునిచ్చారు. మంగళవారం డిఇఓ కార్యాలయంలోని జిఈఆర్ సర్వేపై ఏర్పాటు చేసినకమాండ్ కంట్రోల్ రూమ్ ను పరిశీలించి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వేలో భాగంగా వాలంటీర్ల బృందాలు అన్ని గ్రామాల్లో ఇంటింటికి తిరిగి బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి పాఠశాలలకు పంపేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. మండల తాసిల్దారు, ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్, ఎంఈఓ, పాఠశాల హెడ్మాస్టర్ల ఆధ్వర్యంలో 60 మంది వాలంటీర్లు బృందంగా ఏర్పాటై దీర్ఘకాలికంగా బడులకు వెళ్ళని పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలల్లో చేర్పించేందుకు కృషి చేయాలన్నారు. పాఠశాలల్లో నమోదు కాని పిల్లలను వెంటనే నమోదు చేయించి జగనన్న విద్యా కానుక కిట్లను పంపిణీ చేయాలని డిఈఓ ను ఆదేశించారు. 5-18 సంవత్సరాల లోపు పిల్లలందరూ బడి బయట ఉండకుండా ఖచ్చితంగా పాఠశాలల్లోనే ఉండేలా చర్యలు తీసుకోవడంతో పాటు వాలంటీర్ల పనితీరుపై కూడా స్క్వాడ్ ను ఏర్పాటు చేసి పర్యవేక్షించాలన్నారు.6 సచివాలయాలను జోనల్ గా తీసుకొని సర్వేలో గుర్తించిన బడి ఈడు పిల్లలను ఖచ్చితంగా పాఠశాలల్లో ఉండేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. మండల స్పెషల్ అధికారులు జిఈఆర్ సర్వేపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి బడి ఈడు పిల్లలను గుర్తించి తల్లిదండ్రులను ప్రోత్సహిస్తున్నారన్నారు. రూరల్ మండలాలలో డ్రాపవుట్స్ లేరని, నందికొట్కూరు, ఆళ్లగడ్డ, ఆత్మకూరు తదితర పట్టణ ప్రాంతాల్లో అదనంగా మరొక జిల్లా అధికారిని ఏర్పాటు చేసి డ్రాపవుట్స్ లేకుండా చర్యలు తీసుకోవాలని డీఈఓ ను ఆదేశించారు. బడి ఈడు పిల్లను పాఠశాలలకు పంపినందుకు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.



జిఈఆర్ సర్వే పై విద్యార్థి సంఘాలతో సమావేశం నిర్వహించి డ్రాపవుట్స్ ఉన్న పిల్లలను గుర్తించి బడులకు పంపేలా చర్యలు తీసుకోవాలని సూచించామని డీఈవో కలెక్టర్ కు నివేదించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ తిరుగు ప్రయాణంలో ఎస్పీజీ గ్రౌండ్ సమీపంలో ఉన్న ముగ్గురు పిల్లల వివరాలు అడిగి తెలుసుకుంటూ ఎందుకు బడి బయట ఉన్నారని ప్రశ్నిస్తూ తిరిగి పాఠశాలలకు పంపేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.

## దేవళ్ళ భాస్కరరావు సహకారంతో తుఫాన్ బాధితులకు ఆహార పొట్లాలు పంపిణి

గుడ్లూరు, ద

పవన్ కల్యాణ్ ఆశయాలు జనసేన పార్టీ సిద్ధాంతాలు బలంగా ప్రజల్లోకి తీసుకువెళ్ళే విధంగా కందుకూరు నియోజకవర్గ జనసేన నాయకులు దేవళ్ళ భాస్కర్ రావ్ దాతృత్వం లో మిచాంగ్ తుఫాన్ దృష్టిలో పెట్టుకొని మానవత్వంతో పలువురు బాధితులకు గుడ్లూరు మండల జనసేన నాయకులు ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. గుడ్లూరు మండలంలోని చేవూరు , సాలిపేట గ్రామాల్లో మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో సరి అయిన గూడు లేని వివిధ గిరిజనులు ప్రభుత్వ గృహాలలో తలదాచుకుని వర్షం కారణంగా అన్నం వండుకునే పరిస్థితి లేక ఆహారానికి ఇబ్బంది పడటం తెలుసుకుని గుడ్లూరు మండల జనసేన నాయకులు భాస్కర్ రావ్ సహకారంతో సుమారు వంద మందికి ఆహార పొట్లాలు పంపిణీ చేయడం జరిగింది. ఈసందర్భంగా మూలగిరి శ్రీనివాస్ మాట్లాడుతూ అనేక సేవా కార్యక్రమాలు ద్వారా సహకరిస్తున్న మా జనసేన నాయకులు దేవళ్ళ భాస్కర్ రావ్ కి అలాగే అవసరమైన సందర్భాల్లో పార్టీ బలోపేతానికి సహకరిస్తున్న ఇనకొల్లు శ్రీనివాసులుకి



ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మిచాంగ్ తుఫాన్ వంటి విపత్కర పరిస్థితుల్లో ఆకలితో ఉన్న వారికి ఆహారం అందించడానికి సహకరించిన భాస్కర్ రావ్ మంచితనానికి ఆయన దాతృత్వం నిదర్శనం అన్నారు. అన్నంగి చలపతి మాట్లాడుతూ విపత్కర పరిస్థితుల్లో మా నాయకులు ఆపన్నహస్తం అందించడం వారి మంచితనానికి నిదర్శనం అన్నారు.పై కార్యక్రమం లో పాల్గొన్న జనసైనికులు భైరవరపు రాజా రహంతుల్లా అనిమిశెట్టి మాధవ రావు ఆలా శివ కంఠా హజరత్తయ్య రామిశెట్టి సుబ్బారావు గుండెమడుగుల భాస్కర్ గౌడపేరు రమేష్ శివాజీ టీకనం నాగరాజు సన్నిశెట్టి హరిబాబు జాహ్నవి తదితరులు పాల్గొన్నారు.

## తీరప్రాంత గ్రామాల్లో ఇంటూరి నాగేశ్వరరావు పర్యటన

ఉలవపాడు,

కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు, మంగళవారం సాయంత్రం సముద్ర తీర ప్రాంతాల్లోని గ్రామాల్లో పర్యటించారు. తుఫాను నేపథ్యంలో ఉలవపాడు మండలంలోని చాకిచెర్ల, చిన్నపట్టపుపాలెం, చిన్నపల్లెపాలెం గ్రామాల్లో ప్రజలను పరామర్శించి, యోగక్షేమాలు తెలుసుకున్నారు.ముందుగా చాకిచెర్ల లోని తుఫాన్ షెల్టర్ లో ఆశ్రయం పొందుతున్న బాధితులతో నాగేశ్వరరావు మాట్లాడారు. ప్రభుత్వం తరపున వసతులు సరిగా అందుతున్నాయా లేదా అడిగి తెలుసుకున్నారు. వారికి ఆహార పదార్థాలు పంపిణీ చేశారు. అనంతరం చిన్నపట్టపుపాలెం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా రెండు రోజులుగా తాగునీళ్ల లేక ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు తెలపడంతో, నాగేశ్వరరావు అక్కడ నుంచి తహసీల్దార్ తో మాట్లాడి గ్రామస్తులకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయాలని కోరారు. వర్షాలకు దెబ్బతిన్న వలలను ఆయన పరిశీలించారు. తమకు జీవనాధారమైన వలలు పూర్తిగా దెబ్బతిన్నాయని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులతో మాట్లాడి సహాయం అందేలా కృషి చేస్తానని నాగేశ్వరరావు వారికి హామీ ఇచ్చారు.తరువాత చిన్నపల్లెపాలెం గ్రామంలోనూ ఆయన పర్యటించారు. ఈ రాత్రికి కూడా వర్షాలు కురిసే అవకాశం ఉందని, గాలులు తగ్గేంత వరకు జాగ్రత్తగా ఉండాలని నాగేశ్వరరావు స్థానికులకు జాగ్రత్తలు చెప్పారు. ఏ అవసరం ఉన్నా తమ పార్టీ నాయకులకు సమాచారం ఇస్తే, సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు.చాకిచెర్ల గ్రామ పార్టీ అధ్యక్షుడు మిరియం మల్లికార్జున, పార్టీ నాయకులు ఎందేటి శ్రీను, ఇతర నాయకులు నాగేశ్వరావు వెంట ఉన్నారు.

## సూరారెడ్డిపాలెం వద్ద ఉన్న ఐ.ఓ.సి. డిపోను కొనసాగించమని కోరిన మాగుంట

ఒంగోలు, ఒంగోలు పార్లమెంటు సభ్యులు, మాగుంట శ్రీనివాసులురెడ్డి డిల్లీలో కేంద్ర పెట్రోలియం మరియు నాచురల్ గాస్ సెక్రటరీ పంకజ్ జైన్ ని ఆయన కార్యాలయంలో కలసి ఒంగోలులో-సూరారెడ్డిపాలెం ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ వారి ఆయిల్ డిపోను కొనసాగించమని కోరినారు. ఈ డిపో నుండి ప్రతి నిత్యం చిత్తూరు, కడప, గుంతకల్, కొండపల్లి, విజాగ్ మరియు చెన్నై డిపోలకు ఆయిల్ టాంకర్ల ద్వార ఆయిల్ సరఫరా జరుగుతుందని, ఈ టాంకర్లకు సంబందించిన 250 కుటుంబాలకు చెందిన 2,000 మంది మరియు దీనికి అనుబందంగా ఇతర కుటుంబాలు ఈ డిపో మీద ఆధారపడి జీవించుచున్నారని, ఈ మధ్య ఈ డిపోను మూసివేస్తున్నారని రూమర్లు విన్నామని కనుక ఈ డిపోను కొనసాగించే దానికి చర్యలు తీసుకోనవలసినదిగా సదరు కంపెనీ టాంకర్ వర్కర్ల యూనియన్ కోరినారని, కనుక వారి శ్రేయస్సు కొరకు ఈ డిపోను కొనసాగించవలసినదిగా డిల్లీలో కేంద్ర పెట్రోలియం మరియు నాచురల్ గాస్ సెక్రటరీ, పంకజ్ జైన్ ని కలసి మాగుంట శ్రీనివాసులురెడ్డి కోరినారు.

దానికి ఆయన సానుకూలంగా స్పందించి సదరు డిపోను కొనసాగించేదానికి తప్పక కృషి చేస్తానని తెలియజేశారు.

## మీచాంగ్ తుఫాను వల్ల నష్టపోయిన రైతులకు ఆర్థికంగా ఆదుకోవాలి

### -నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి

వెలిగండ్ల, , డిసెంబర్ 5: మీచాంగ్ తుఫాను వల్ల నష్టపోయిన రైతులకు ఆర్థికంగా ఆదుకోవాలని నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి డిమాండ్ చేయడం జరిగింది. గత మూడు రోజులుగా ఏకధాటిగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల వెలిగండ్ల మండలంలోని అన్ని గ్రామాల పంటలు పూర్తిగా దెబ్బతిన్నై అన్నారు .కంది, మినుము ,మిరప ,పొగాకు ,తోటలను పరిశీలించి ఎకరానికి 20వేల రూపాయలు ఆర్థిక సాయం అందించాలని ఆయన కోరారు. ఏదో తూతూ మంత్రంగా చేయకుండా గతంలో లాగా కాకుండా పెరిగిన రేట్లకి తగ్గట్లుగా రైతులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వం డిమాండ్ చేయడం జరిగింది. తుఫాన్ కారణంగా గ్రామాలలో అనేక చెట్లు నేలకొరిగిన అన్నారు. వెలిగండ్ల మండలంలోని గోకులంలో వెలిగండ్ల కనిగిరి రహదారిలో విద్యుత్ స్తంభం పూర్తిగా పడిపోవడం జరిగింది .అధికారులు సకాలంలో స్పందించి విద్యుత్తు సరఫరాను గోకులం మరియు మనవరాజు పల్లి కి అందవలసిందిగా అధికారులను ఆయన కోరారు.









## తప్పెట కళాకారుల సమస్యల పరిష్కారం కోసం మీ బిడ్డలా నేనున్నాను.

- - ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి



ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 05:

తప్పెట కళాశాలరుల సమస్యల పరిష్కారానికి మీ బిడ్డలా నేనున్నానని ఎప్పుడైనా నా ఇంటి తలుపు తట్టవచ్చని ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నంద్యాల పట్టణం ప్రథమనందీశ్వరస్వామి దేవస్థానంలో డా.వైఎస్సార్ కళ్యాణమండపంలో ఆది అరుందతీ తప్పెట కళాకారుల అభినందన కార్యక్రమం బాయికాటి ప్రహల్లాద్ అధ్యక్ష్యతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నంద్యాల శాసన సభ్యులు శిల్పారవిరెడ్డి, ఏపీపీఎస్సీ మాజీ చైర్మన్ డా.నౌమాన్, ఏపీ ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ డా.శశికళరెడ్డి హాజరయ్యారు. ఆది తప్పెటక కళాకారులకు భవనానికి స్థలం కేటాయించిన సందర్భంగా అభినందన సభ ఏర్పాటు చేశారు. తప్పెటక కళాకారులకు శిల్పాకుటుంబంతో అనుభందం మరచిపోలేదని, శిల్పాకుటుంబం మీకుటుంబంమేనని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డిమాట్లాడుతూ...తప్పెటకళాకారులతో మనిషికి విడదీయలని అనుభందం ఉందని,శుభమైనా, అశుభ కార్యక్రమమైనా తప్పెట కళాకారులు లేనిదిజరగదని తెలిపారు. తప్పెట కళాకారులు ఏకతాటిపైకి ఒక వేదికపైకిరావడం సంతోషంగా ఉందన్నారు. వృత్తిని కాపాడే బాధ్యతప్రభుత్వంపైన ఉందని, వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో కళాకారులకు3వేల పెన్షన్ ఇవ్వడం జరగుతున్నదన్నారు. అర్హులైన ప్రతివారికి ఇళ్ల స్థలాలు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి చిన్నసహాయాన్ని గుర్తుంచుకొనే మంచి మనస్థత్వం ఉన్న తప్పెటకళాకారులను అభినందిస్తున్నామన్నారు. నాడు శిల్పామోహన్రెడ్డి తప్పెట కళాకారులకు తప్పెట్లను ఇచ్చారని గుర్తుచేశారు.భవిషత్తులో తప్పెట కళాకారుల అభివృద్ధికి, సంక్షేమానికి కృషిచేస్తామని తెలిపారు. అనంతరం ముఖ్యఅతిధులను ఘనంగాసన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆది అరుందతి తప్పెటకళాకారుల ప్రతినిధులు పాల్గొన్నారు.

## 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులందరూ ఓటరుగా నమోదు చేసుకోండి.

### -జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల, డిసెంబర్ 05:

వచ్చే సాధారణ ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024 జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన లేదా నిండుతున్నట్లయితే ఓటరుగా ఫార్మ్ 6 ద్వారా ఆన్లైన్ లేదా ఆఫ్లైన్ ద్వారా ఓటర్ గా నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. పోలింగ్ పరిధిలో నివాసం ఉన్నవారు సంబంధిత పోలింగ్ ప్రాంతంలోని బూత్ స్థాయి అధికారి లేదా ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారికి నేరుగా ఫార్మ్ 6 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఆన్లైన్ లో అయితే www.eci.gov.in, www.ceoandhra.nic.in, www.voters.eci.gov.in వెబ్ సైట్ ద్వారా ఫార్మ్ 6 నింపి దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. మరింత సమాచారం %d% సహాయం కోసం టోల్ ఫ్రీ నంబరు 1950కు డయల్ చేయాల్సిందిగా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఈవీఎం ల పనితీరు ప్రదర్శనపై (డిమానిస్ట్రేషన్) సంపూర్ణ శిక్షణ పొందండి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల, డిసెంబర్ 05:

ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ (ఈవీఎం) పనితీరు ప్రదర్శనపై (డిమానిస్ట్రేషన్) సంపూర్ణ శిక్షణ పొంది అన్ని నియోజకవర్గాల్లోని ప్రజల్లో అవగాహన తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఈవీఎంల పనితీరుపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ (ఈవీఎం) లలో కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వివి ప్యాడ్ తదితర పరికరాల వినియోగం ఓటు వేసే విధానం తదితర అంశాల్లో సంపూర్ణ శిక్షణ పొందాలన్నారు. శిక్షణ పొందిన అంశాలను అన్ని నియోజకవర్గాల్లో ఈఆర్వో, ఏఈఆర్ఓ ల ఆధ్వర్యంలో ప్రతి మండలంలోని పోలింగ్ కేంద్ర పరిధిలోని ప్రజల్లో సంపూర్ణ అవగాహన తీసుకురావాలన్నారు. ఈవీఎంల పనితీరుపై ఎలాంటి సందేహాలు ఉన్నా, శిక్షణ తరగతుల్లో మాస్టర్ ట్రైనర్లచే నివృత్తి చేసుకోవాలన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో డిఆర్ఓ పుల్లయ్య, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కామేశ్వరరావు, స్వీప్ నోడల్ అధికారి పరమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



# పూజాహెగ్డే బ్యాక్ టూ పెవిలియన్ తప్పడం లేదా?

అమ్మడు మళ్లీ బ్యాక్ టూ పెవిలియన్ అన్నట్లుగా టాలీవుడ్ లో షురూ చేస్తున్నట్లు తెలుస్తోంది ముంబై బ్యూటీ పూజాహెగ్డే ఒక్కసారిగా టాలీవుడ్ కి దూరమైన సంగతి తెలిసిందే. బాలీవుడ్ లో బిజీ అయ్యే ప్రయత్నాల్లో భాగంగా అమ్మడు వచ్చిన అవకాశాలు సైతం వదులుకుంది. 'గుంటూరు కారం'లో మెయిన్ లీడ్ కి ఎంపికైనా తిరస్కరించి బాలీవుడ్ కి వెళ్లిపోయిందంటే? అక్కడ రాణించాలి అన్న కసి ఏ రేంజ్ లో ఉందో అర్థమైంది. కానీ ఇది నిన్నటి మాట. నేడు సన్నివేశం అందుకు భిన్నంగా కనిపిస్తుంది. అమ్మడు మళ్లీ బ్యాక్ టూ పెవిలియన్ అన్నట్లుగా టాలీవుడ్ లో షురూ చేస్తున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే సొగసరి మళ్లీ తెలుగు సినిమాలతో బిజీ అయ్యే ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు సమాచారం. కొన్ని రోజులుగా హైదరాబాద్ లోనే తిష్ట వేసి కథలు వింటుందిట. వాటిలో కొన్నింటిని ఫైనల్ చేసినట్లు చెబుతు న్నారు. రెండు సినిమాలు రెడీ సమాచారం. అందులో ఒకటి నాని సరసన అని తెలిసింది. నాని హీరోగా తమిళ దర్శకుడు శిబి చక్రవర్తి ఓసినిమా ప్లాన్ చేస్తోన్న సంగతి తెలిసిందే. అందులో హీరోయిన్ గా పూజా హెగ్డేని ఎంపిక చేసినట్లు సమాచారం. అలాగే మెగా మేనల్లుడు సాయితేజ్ ప్రాజెక్ట్ లోనూ ఛాన్స్ పూజాకే ఇస్తున్నట్లు వినిపిస్తోంది. మరోవైపు మలయాళం హీరో దుల్కార్ సల్మాన్ కొత్త సినిమాలోనూ బుట్టబొమ్మకే ఛాన్స్ ఇచ్చినట్లు గుస గుస వినిపిస్తుంది. వీటి వివరాలు అతి త్వరలోనే పూజ ప్రకటించనుందని సమాచారం. పూజాహెగ్డేకి టాలీవుడ్ కి తిరిగి రాగానే ఇలా అవకాశాలు రాకపోవడానికి ఓకారణం ఉందండోయ్. అమ్మడు ఫెయిలై బాలీవుడ్ కి వెళ్లలేదు. సక్సస్ ల్లో ఉండగానే కొన్ని ప్రత్యేక కారణాలతో బాలీవుడ్ కి వెళ్లింది. కానీ అక్కడ పరిస్థితులు పూజాకి అనుకూలంగా కనిపించలేనట్లుంది. 'కిసీకా భాయ్ కిసీకా జాన్'..'సిర్కస్' లాంటి సినిమాలు భారీ అంచనాల మధ్య రిలీజ్ అయినా వైఫల్యాలు తప్పలేదు. ఆ తర్వాత కొత్త అవకాశాలు రాలేదు. దీంతో లాభం లేదనుకున్న పూజా మళ్లీ టాలీవుడ్ వైపు చూస్తున్నట్లు తెలుస్తోంది

# లంగా ఓణీలో బిబి బ్యూటీ అందం



అందుకే రెగ్యులర్ గా అందాల ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా రెడ్ ఓణీ, ముదురు ఆకుపచ్చ రంగులో ఉన్న లంగా జాకెట్ తో నందిని రాయ్ కళ్లకు ఇంపుగా కనిపిస్తోంది. 2010 లో మిస్ ఆంధ్రప్రదేశ్ విజేతగా నిలిచిన ముద్దుగుమ్మ నందిని రాయ్. ఈ అమ్మడు సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టి చాలా సినిమాలే చేసింది. కానీ పెద్దగా సక్సెస్ లు దక్కక పోవడంతో తక్కువ సమయంలోనే కనిపించకుండా పోయింది. అయితే అదృష్టం కొద్ది ఈ అమ్మడికి బిగ్ బాస్ లో ఛాన్స్ రావడంతో మళ్లీ వెలుగులోకి వచ్చి సందడి చేస్తోంది. బిగ్ బాస్ ద్వారా వచ్చిన పాపులారిటీతో ఈ అమ్మడు సోషల్ మీడియా ద్వారా అందాల ప్రదర్శన చేస్తూ మంచి ఫాలోయింగ్ ను సొంతం చేసుకుంది. ఆ ఫాలోయింగ్ తో సినిమాలు మరియు సిరీస్ ల్లో ఇంకా ఇతర షో ల్లో నటించే అవకాశాన్ని దక్కించుకుంటూ ఉంది. మొత్తానికి సోషల్ మీడియా ద్వారా అందాల ప్రదర్శన ఈమెకు కలిసి వచ్చింది. అందుకే రెగ్యులర్ గా అందాల ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా రెడ్ ఓణీ, ముదురు ఆకుపచ్చ రంగులో ఉన్న లంగా జాకెట్ తో నందిని రాయ్ కళ్లకు ఇంపుగా కనిపిస్తోంది. నడుము, నాభి అందాలను చూపిస్తూ, వయ్యారాలు ఒలకబోస్తూ జామకాయ కొరుక్కు తింటూ ఫోటోలకు ఫోజ్ ఇచ్చి అందరి కళ్లు పెద్దవి అయ్యేలా చేసింది. నందిని రాయ్ కొరుక్కు తింటున్న ఆ జామకాయ తాము తినాలి అనిపించే విధంగా ఊరిస్తోంది అంటూ నెటిజన్లు కొందరు కామెంట్స్ చేస్తున్నారు. మొత్తానికి నందిని రాయ్ ఈ రేంజ్ లో అందంగా ఉన్నా కూడా మన ఫిల్మ్ మేకర్స్ ఎందుకు పట్టించుకోవడం లేదు.. కనీసం ఐటెం సాంగ్స్ లో అయినా ఛాన్స్ ఇవ్వచ్చు కదా అంటూ కొందరు ఆమె ఫ్యాన్స్ ప్రశ్నిస్తున్నారు

# బన్నీ ఒక్కో సినిమాకి ఇంత గ్యాప్ తీసుకున్నాడా?



ఇదిలా ఉంటే గత కొంతకాలంగా అల్లు అర్జున్ ఒక సినిమా నుంచి మరో సినిమాకి తీసుకున్న టైమ్ ఎంతో ఇప్పుడు తెలుసుకుందాం. 'పుష్ప' మూవీతో పాన్ ఇండియా స్టార్ గా మారిపోయాడు అల్లు అర్జున్. సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ సక్సెస్ అందుకుంది. ఇక రీసెంట్ గా ఈ మూవీలో బన్నీ నటనకు నేషనల్ అవార్డు కూడా వచ్చింది. ప్రస్తుతం 'పుష్ప 2' తో తన క్రేజ్ ని మరింత పెంచుకునే పనిలో ఉన్నాడు ఐకాన్ స్టార్. 'పుష్ప 2' షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ సినిమా తర్వాత కూడా బన్నీ చేయబోయే ప్రాజెక్ట్స్ అన్నీ బడా డైరెక్టర్ తో ఉండడం విశేషం. ఇదిలా ఉంటే గత కొంతకాలంగా అల్లు అర్జున్ ఒక సినిమా నుంచి మరో సినిమాకి తీసుకున్న టైమ్ ఎంతో ఇప్పుడు తెలుసుకుందాం.. కెరియర్ స్టార్టింగ్ లో ఒక సినిమా చేసి మరో సినిమా సెట్స్ ని తీసుకెళ్ళేందుకు తక్కువ సమయం తీసుకున్న బన్నీ ఈ మధ్యకాలంలో కాస్త ఎక్కువ టైం తీసుకున్నాడు. ముఖ్యంగా 'సరైనోడు' సినిమా నుంచి బన్నీ ప్రతి సినిమాకి ఎక్కువ సమయాన్ని కేటాయించాడు. సరైనోడు నుంచి 'దువ్వాడ జగన్నాధం' సినిమా చేసేందుకు బన్నీకి పట్టిన సమయం 428 రోజులు. ఇక 'దువ్వాడ జగన్నాథం' నుంచి 'నా పేరు సూర్య నా ఇల్లు ఇండియా' సినిమాకి 316 రోజులు పట్టింది. 'నా పేరు సూర్య' నుండి 'అలవైకుంఠపురంలో' సినిమాకైతే ఏకంగా 619 రోజుల టైం పట్టింది. 'అలవైకుంఠపురములో' నుంచి 'పుష్ప' కి 706 రోజులు పడితే 'పుష్ప' నుండి 'పుష్ప 2' కి ఏకంగా 973 రోజుల సమయం పట్టింది. వీటిల్లో అలవైకుంఠపురంలో, పుష్ప: ది రైజ్, పుష్ప: ది రూల్ సినిమాలకి బన్నీ ఎక్కువ టైం తీసుకోవడం గమనార్హం. ఈ సినిమాలకు ఎక్కువ సమయం కేటాయించినా వాటితోనే బన్నీ పాపులారిటీ భారీగా పెరిగింది. అయితే ఫ్యాన్స్ మాత్రం కనీసం ఏడాదికి ఒక సినిమా అయినా రిలీజ్ చేస్తే బాగుంటుందని కోరుకుంటున్నారు. మరి రాబోయే రోజుల్లో బన్నీ చేయబోయే ప్రాజెక్ట్స్ విషయంలో ఇదే ఫాలో అవుతాడా? లేక తక్కువ సమయంలో కంప్లీట్ చేసి అభిమానులను అలరిస్తాడా? అనేది చూడాలి. ఇక 'పుష్ప2' విషయానికొస్తే.. సుమారు రూ.400 కోట్ల భారీ బడ్జెట్ తో మైత్రి మూవీ మేకర్స్ ఈ సినిమాని నిర్మిస్తున్నారు. పార్ట్-1 భారీ సక్సెస్ అందుకోవడంతో 'పుష్ప 2' విషయంలో ఎక్కడా కాంప్రమైజ్ అవ్వకుండా సినిమాని తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే సినిమాపై అంచనాలు తారస్థాయిలో ఉన్నాయి. వాటికి ఏమాత్రం తగ్గకుండా సుకుమార్ ఈ సినిమాని చిత్రీకరిస్తున్నారు. వచ్చే ఏడాది ఆగస్టు 15న ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది



# చిరిగిన జీన్స్, నలిగిన షర్ట్..

అమ్మడు అదుర్స్ రెగ్యులర్ గా అందమైన ఫోటోలను షేర్ చేస్తూ నెటిజన్స్ కి కన్నుల విందు చేస్తోంది. తాజాగా మరో ఇంట్రెస్టింగ్ ఫోటో షూట్ షేర్ చేసింది. పూరి మెచ్చిన హీరోయిన్ గా పేరు దక్కించుకని ఇస్మార్ట్ బ్యూటీ అనిపించుకున్న ముద్దుగుమ్మ నభా నటేష్. కన్నడ సినీ పరిశ్రమలో నటిగా అడుగు పెట్టి తెలుగు సినిమాకు నన్ను దోచుకుందువటే సినిమాతో పరిచయం అయిన నభా తక్కువ సమయంలోనే మంచి పేరును దక్కించుకుంది. అంతే స్పీడ్ గా ఆఫర్లు కోల్పోయింది. తెలుగు లో ఎంట్రీ ఇచ్చిన తక్కువ సమయంలోనే పూరి జగన్నాద్ మూవీ ఇస్మార్ట్ శంకర్ సినిమాలో నటించే ఛాన్స్ దక్కించుకుంది. ఆ సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకోవడంతో ముందు ముందు ఈ అమ్మడు చాలా ఆఫర్లు దక్కించుకోవడం ఖాయం అని.. స్టార్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ గా నిలవడం ఖాయం అని అంతా అనుకున్నారు. కరోనా ఇతర కారణాల వల్ల నభా నటేష్ సినిమాల్లో సందడి చేయడం లేదు. కానీ సోషల్ మీడియాలో మాత్రం ఈ అమ్మడి జోష్ కనిపిస్తోంది. రెగ్యులర్ గా అందమైన ఫోటోలను షేర్ చేస్తూ నెటిజన్స్ కి కన్నుల విందు చేస్తోంది. తాజాగా మరో ఇంట్రెస్టింగ్ ఫోటో షూట్ షేర్ చేసింది. ఈసారి టోర్న్ జీన్స్ తో మలిగిన సింపుల్ షర్ట్ ధరించి, ఇన్ షర్ట్ వేసి పై బటన్ వదిలేసి మాస్ లుక్ లో కనిపించింది. అందుకే ఇస్మార్ట్ బ్యూటీని మాస్ బ్యూటీ అని కూడా అంటారని ఈ ఫోటోలకు చాలా మంది కామెంట్స్ చేస్తున్నారు

# యశ్ సరసన నాయికగా సాయిపల్లవి?



సాయిపల్లవికి ఈ మధ్య కాస్త గ్యాప్ వచ్చిందనే చెప్పాలి. తెలుగు నుంచి ఆమెకి నచ్చిన కథ వెళ్లకపోవడమే అందుకు కారణమని చెప్పాలి. అందువల్లనే ఆమె ఇతర భాషల్లో తనకి నచ్చిన సినిమాలను చేసుకుంటూ వెళుతోంది. 'తండేల్' కథ నచ్చడంతో ఇటీవలే ఆమె ఆ సినిమాకి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం జరిగింది. చైతూ - చందూ మొండేటి కాంబినేషన్లో ఆమె ఈ సినిమా చేస్తోంది. ఇక ఇప్పుడు కన్నడ స్టార్ యశ్ సరసన ఆమె చేయనున్నట్టుగా ఒక టాక్ బలంగా వినిపిస్తోంది. ప్రస్తుతం యశ్ 19వ సినిమాకి సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ శుక్రవారం రోజున ఈ సినిమా టైటిల్ ను రివీల్ చేయనున్నారు. అందుకు సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చేసింది. గీతూ మోహన్ దాస్ ఈ సినిమాకి దర్శకత్వం వహించనున్నారు. ఈ సినిమాలో కథానాయికగా సాయిపల్లవి కనిపించనుందని అంటున్నారు. ఆమె ఎంపిక జరిగిపోయిందనే ప్రచారం జోరుగానే ఉంది. అయితే అధికారిక ప్రకటన రావలసి ఉంది. తన పాత్రకి ప్రాధాన్యత ఉండాలి .. గుర్తింపు ఉండాలని బలంగా భావించే సాయిపల్లవి, ఈ సినిమా చేయడమనేది ఎంతవరకూ వాస్తవమనేది చూడాలి